నల్ల గులాబీ

జెమిని

సూర్నారాయణ నిద్రలేచాడు.

తొజాలాగానే పిక్షలు కిలకిలారావాలు చేసాయ్.

చల్లని పిల్లగాలి కిటికీలోంచి దూసు కొచ్చింది.

సూర్యుడు సప్తాశ్వాల్ని అధిరోహించాడు

ఆకాశం రాగరంజితమైంది.

ఇంటిముందు మల్లెతీగ రెండు బొండు మల్లెల్ని పూచింది.

కిటికీలోంచి చూస్తే కళకళ లాడుతూ ఈడొచ్చిన పెళ్లికూతుర్లా ఉందంతా—

నవనవలాడుతూ తెల్లటి గులాబీలా విచ్చుకుంది ఊరంతా—

ఒక కిటికీ రెక్కని మూసేశాడు సూర్నారాయణ.

ఇంకా వెలుగు విక్కవవుతూ కళ్ళ ముందుకు తోసుకొస్తూంది రెండో రెక్కని మూసేశాడు.

ఇంక వెలుగు చొచ్చుకొచ్చే సాహసం చెయ్యలేకపోయింది.

కంతల్లోంచి, అద్దాల్లోంచి కనిపించ నంతగా వొచ్చి అలుక్కుపోయింది.

'హమ్మ! కాస్త ప్రాణంకి హాయిగా ఉంది'

...'చీకటి గదిలో పక్కమీద ముడుచుకు పడుకుంటే కొంచెం తేలిగ్గా వుంది' అను కున్నాడు సూర్నారాయణ.

ఉన్నట్టుండి కాళ్ళు రెండూ దగ్గరపా చేసి చాచాడు.

దుప్పటీతీసి మోకాలుదాకా లాక్కు న్నాడు.

తిరిగి దుప్పటిని పాదాలదాకా లాక్కుని పక్కకి ఒత్తిగిల్లి చూశాడు. మంచం ప్రక్కన స్టూలు అలానే ఉంది. టేబుల్ గడియారం అల్మైరా అద్దంలోంచి మూలుగుతోనేవుంది రాజా స్నో పవుడర్' వాడు కొట్టించిన కాలెండర్‌లోని ఆడదాని బొమ్మ నవ్వుతోనేవుంది ...

వీధిలో రిక్షాలు, అందులో మనుషులు తిరిగే నవ్వడి వినిపిస్తూంది. చూస్తుండ గానే బారెడు పొద్దెక్కుతుంది. కిటికీ తెరుస్తే సూర్యుడు ఒంటిని వెళ్ళ మనిపిం చొచ్చు. తెరవకపోతే కళ్ళు మూసుకు ఇంకో అరగంట నిద్ర 'సుఖాన్ని అన్వే షించొచ్చు.

కానీ నిద్రపట్టదు చలనంలేని, జీవం లేని వస్తువుల్లో తనుకూడా ఒక నమూనా ఏమో అనిపిస్తోంది.

నిద్రలేచిన సూర్యనారాయణ చుట్టూరా కందిరీగల్లా ఆలోచనలు చుట్టుముడు తున్నాయ్.

తప్పించుకోవటానికా అన్నట్టుగా విసు రుగా దుప్పట్ని లాగేశాడు. లేచి మంచం మీద కూర్చున్నాడు ఆలోచనల స్థానే రాత్రి వొచ్చిన కల మస్తిష్కంలో దృశ్య మయింది.

విషాదంగానూ వుంది చిరాకుగానూ వుంది కలలోకి వొచ్చిన సుందరి అసూర్యం పశ్య అయిన రాజకుమార్తె కాదు కనీసం ప్రాణం లేని అజంతా శిలాసుందరి అయినా బాగుండి పోయేది

తను ఎప్పుడూ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు ఆమె ఎప్పుడూ (తనతో) పంటితో కాని, పెదవితోకాని మాట్లాడలేదు

ఆర్నెల్లకోసారి భయపడుతూ వొచ్చి, కళ్ళతో ఇదేమిటి అన్నట్టు చూసేది తను మాట్లాడకుండా అర్థంకాని చోట అక్షరాల్ని గుండ్రంగా చెక్కేవాడు డ్రాఫ్టు పట్టుకుపోయి టైప్‌మిషన్‌లోకి మొహాన్ని దించుకునేది

టక్ టక టక. టక్ టక టక

సూర్నారాయణ నెంపాదిగా పోయి తలుపు తీశాడు

అశ్రుధారలు చెంపల్ని తడిపేశాయ్

పింపిరిజుత్తు నుదుటిని కప్పేస్తోంది

బయట హోరుమని వర్షం ఆకాశం చీకటిలో పెనిమిటి చనిపోయినట్టుగా ఏడుస్తోంది.

జిగేల్‌మని మెరుపు .. ధడేల్‌మని మూసుకున్న తలుపు

'ఏమిటేమిటి? అసలేమిటి జరిగింది?'

* * *

'ఆమె మాట్లాట్టంలేదు

పెదవులు వొణుకుతున్నాయ్.

ఆపాదమస్తకం కంపిస్తోంది.

సూర్నారాయణ లైటువేశాడు. తెల్ల కాయితంలో గబగబా రాసేడు

'ఏమిటిది?—అసలేమిటి జరిగింది?'

ఆమె ఏడ్వటం మొదలు పెట్టింది సన్నగా మొదలయిన ఏడుపు నక్కకూసినట్టుగా పదిగొంతుకలతో, ముప్పయ్ మూడు బాకాల్ని ఒక్కసారి ఊదినట్టుగా మారుమోగి పోయింది

'ఏయ్ నాగరత్నం' అని బిగ్గరగా అరిచాడు

పిలుపు ప్రతిధ్వని శతఘ్నిలా ప్రేలింది.

దెబ్బతిన్న పక్షిలా తటపట కొట్టుకుని కాళ్ళమీద పడిపోయింది నాగరత్నం

మోకాళ్ళకి నుదురు ఆనించి వెక్కి వెక్కి ఏడుస్తోంది

కోటికోర్కెలు గుండెల్లో అణిచేసుకున్న నిస్సహాయత్వం దీనంగా పెనవేసుకుపోయింది.

ఆమె వెచ్చటి కన్నీళ్ళు పాదాల్ని తడిపి, మెలితిరిగిన నరాల్ని సాగదీసి అతడ్ని ఊర్ధ్వముఖంగా పెంచేస్తోంది

ఆమె కళ్ళల్లో కలువ రేకులు లేవు. కన్నీళ్ళ చెలమలు నిండిఉన్నాయ్. ఆశల నక్షత్రాల కంటిపాపలు ఆ తడిలో మెరుస్తున్నాయ్

కాళ్ళను పెనవేసుకుపోయిన చేతులు వొంకర తిరిగి నాగుపాముల్లా బుసకొడుతున్నాయ్

సూర్నారాయణ శరీరం ఆ వికృతాన్ని చూసి గజగజా వొణికింది అవమానంతో శరీరంలోంచి సెగలు, పొగలు రేగాయి పురుగుని విదిలించినట్టుగా విదిలించేశాడు

ఆమె కళ్ళు మాట్లాడ్డం అతనికి తెలుసు

'దిగులుతో గుండెల్ని చెరువుగా చేసుకోకు నీకు నేను తోడుగా వున్నాను ఈ ఒంటరి జీవితాన్ని, వెచ్చటి యవ్వనపు పొంగుని ఇక భరించలేను నేను పోగొట్టుకున్నది నీలో చూసుకొనీ — అగ్నికీలల్లో, అవమాన భారంతో దహించుకుపోతున్న నీ శరీరానికి నా ప్రేమతో అమృతపుజల్లు కురిపించి చల్లబరుస్తాను'

'యూ! డెవిల్! గెటౌట్' అని గొంతుక పగిలేలా అరిచిన సూర్యనారాయణ కలలోంచి తేరుకుని లేచి మంచినీళ్ళు తాగి తిరిగి పడుకున్నాడు.

నిద్రలేచాక, ఉదయిస్తున్న భానుడుగాని, స్పృశించిన సమీరంగాని, వికసించిన పుష్పంగాని మనస్సును ఆహ్లాదపర్చలేదు.

కళ్ళల్లోకి దూసుకవొచ్చిన వెలుగు హృదయంలో నాటుకున్న ములుకులా బాధించింది

రాత్రివొచ్చిన అర్థంలేని కలతో వుండుకి కారం చల్లినట్టుగా అయింది

దరిద్రుడికి నోట్లో శని—వెధవది, సబ్‌కాన్షస్ మైండ్‌లో దాక్కున్న భావాలు ఈ దరిద్రపు కలలుగా మారి దెయ్యంలా పీక్కుతింటాయ్ కాబోలు

సూర్నారాయణమనసు ఛిద్రం అయింది

లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు తల దువ్వుకుంటోంటే అద్దం చేతిలోంచి జారి పడి ముక్కలయింది.

హోటల్ మెట్లు దిగుతోంటే కాలు జారి ముందుకి తూలిపడబోయాడు మడమ దగ్గర గీసుకుపోయి చర్మం చిట్లి నెత్తురు కారినా చూసుకోలేదు. చుట్టూ చూశాడు. ఎవ్వరూ అతన్ని గమనించటంలేదు. కళ్లల్లో నీళ్లు తిరగబోయి ఆగిపోయాయ్.

రిక్షాని కేకేసి అందులోంచి ఏకాఏకిన ఆఫీసు గుమ్మం ముందు దిగాడు, ఆఫీసు గుమ్మం ముందు ఒక్క నిమిషం తటపటాయించాడు. గుమ్మంనించి తన సీటుకు వెళ్లి కూచోవాలంటే నాగరత్నాన్ని దాటుక వెళ్లాలి మరో పదిమంది గుమాస్తాల చూపుల తట్టుకొని నెట్టుకుంటూ వెళ్లాలి.

సూర్నారాయణ, ఆ ఆఫీసులో సీనియర్ క్లార్క్. ఆఫీసరుకి సూర్యనారాయణ అంటే ఎందుకో అభిమానం

ఆ అభిమానం వెనుక ఏదో మూల 'సింపతీ' లాంటిది ఉందని సూర్యనారాయణకి కోపం,

ఇటీవల అతనింటికి వెళ్లినప్పుడు ఈర్ష్య లాంటిది కూడా 'భగ్' మంది

సూర్యనారాయణలాంటి వాళ్లు ఆఫీసర్ మీద జాలిపడాలి ఆఫీసర్‌కంటే ఒకటో అరో ఎక్కువ క్వాలిఫికేషనే వుంది సూర్యనారాయణకున్న ఉంగరాల నొక్కులజుత్తు ఆఫీసర్‌కి లేదు ఆఫీసర్ కాల్చే సిగరెట్ కంటే సూర్నారాయణది కాస్ట్లీ బ్రాండ్. సూర్యనారాయణ రాసిన వ్యాసాలు ఆంగ్ల దినపత్రికల్లోనూ, కథలు తెలుగు వార పత్రికల్లోనూ ప్రచురితమయ్యాయి

రెండు మూడేళ్ళుపోతే సూర్నారాయణ ఆఫీసర్ సీట్లో కూర్చుని, స్టెనోకి డిక్టేషన్ ఇవ్వగలడు

కాని ఆఫీసర్‌కి సూర్యనారాయణ అంటే అభిమానం అభిమానం చూపించే ఆఫీసరంటే సూర్నారాయణకి కోపం ఆఫీసు గుమ్మంనించి సీట్లోకి వెళ్లి కూచునేసరికి యోజనాలు నడిచాడు సూర్యనారాయణ.

నాగరత్నం కనిపించగానే రాత్రి కల గుర్తుకొచ్చింది సీట్లోకి పోయాక నాగరత్నాన్ని చూడాలనిపించింది

నాగరత్నాన్ని ఒక్కసారి చూస్తే రెండోసారి చూడాలనిపించదు వయసు తెచ్చిన వొంపులు తప్పించి, స్త్రీత్వం ప్రసాదించిన సౌకుమార్యం చాలా తక్కువ.

నాగరత్నం తలంటుకుని ఎర్రగులాబీ జడలో పెట్టుకుంది.

ఆమె పెట్టుకున్న తెల్లటి కాయితంలో ఆమె వొంటి నలుపు వేలితోగిచ్చి అద్దితే వేలిమ్మీద స్పష్టంగా అవుపిస్తుంది.

ఒక్క పన్నుకూడా వరుసలో ఉన్నట్టు అనిపించదు. చిన్ననుదుటిని, దట్టమైన కనుబొమ్మలు వికారంగా ఆవరించాయి.

ఆమెను మొదటిసారిగా చూసినట్లని పించింది సూర్యనారాయణకి.

వొళ్ళంతా చెమటపట్టింది. రాస్తోంటే చెయ్యివొణికింది కాయితాల్లో ఏడుస్తోన్న నాగరత్నం అతని చేతినిపట్టి లాగుతోంది.

అతనికాళ్ళకేసి చూసి విరగబడి నవ్వు తోంది...

నాగరత్నం నిజంగానే నవ్వుతోంది.

మందపాటి పెదవులతో చిరు మంద హాసం ఒలికిస్తూంది.

ఎందుకా నవ్వు?

ఏం చూసుకుని ఆ సుందరాంగికి ఆ నవ్వు?

'మిస్ నాగరత్నం!' సూర్యనారాయణ పిల్చాడు.

'నాబొంద ఇది మిసెస్ అయ్యేదెప్పుడు?' అని మనస్సులో అనుకున్నాడు.

పిలుపుకి నివ్వెరపోయింది నాగరత్నం. నింపాదిగా నడుచుకొచ్చింది.

హిందీ సినిమాల్లో హీరోలా ఉండే సూర్నా రాయణ మొహం వాడిపోయింది.

'దీనికి చెప్పేయాలి' అనుకున్నాడు సూర్నారాయణ.

'ఆ అందమైన గులాబీ తల్లోంచి తీసి పారేయ్' అని అందామను కున్నాడు.

అతడు వెలుగునూ, చీకటినీ పక్క పక్కన చూడలేడు.

చంద్రుడి అందాన్ని చిన్నపుచ్చేమచ్చని భరించలేడు.

సౌందర్యానికి హద్దులు ఏర్పరచటం, తాజుమహల్ ముందు దిష్టిబొమ్మ నుంచ టం ఇష్టంలేదు.

జీవిత నందనవనంలో అన్నీ పారిజాతాలే కావాలి.

రెక్కలు విప్పుకున్న కోరికలు అనంతా కాశంలో అలిసిపోకుండా విహరించాలి.

తన కిష్టమైంది ఎర్రని గులాబీ పుష్పం.

ఎర్ర గులాబి

ఆ గులాబీని తల్లో పెట్టుకునేందుకు కొన్ని అర్హతలు కావాలి.

ఆ పరిమళం గుబాళింపు గుండెల్లో నింపుకునే జాతకం ఉండాలి.

అందుకే.

'ఆ అందమైన గులాబీ తల్లోంచి తీసి పారేయ్' అందామనుకున్నాడు.

నాగరత్నం వచ్చి 'ఎందుకో' ప్రశ్నించ కుండానే నిల్చుంది.

'ఇంత అందమైన పువ్వు నీకు బాగా లేదు అంటే,

'ఇంత అందమైన మొహం మీ కనవ సరం' అని తప్పకుండా అంటుంది.

పాపం ఆ అమ్మాయి వొచ్చి చాలా సేపయింది.

అందరూ ఆశ్చర్యంగా తనని చూస్తు న్నారు. ఏదోచెప్పి పంపించెయ్యాలి అను కున్నాడు సూర్నారాయణ.

ఎవరి కోసం?

ఉదయించే సూర్యదేవుని
కిరణం భువి సోగెను,
ఊగాడే అంతరంగం
ఇటునటు పడసాగెను,
ఎచట ఆగునో!
ఎటుల పోవునో!

చిగురులలో పూవులున్నవి,
చింతనలో ఆశలున్నవి,
విధిపవనం వీచేవరకు
వేచియుంటె మార్గమ్మున,
ఎపుడు పూయునో!
ఎచట నవ్వునో!

తెలియని లోకాల నెంచి
తెలిసి శాంతి పొందుగాడే,
తెలిపొందుటె ఆశయం,
తెలినవ్వుల ఆలయం,
పయనించే దెక్కడికో!
కనుపించే దెన్నటికో!

తీరమ్మను కౌగిలింప
తేలివచ్చు చిప్పియలు,
లోకమ్మను వృష్టింపగ
లోలోపల మురియు మొగ్గ,
చేరుట యది ఎప్పుడో!
విరియుట యది యెన్నడో!

—ఆకొండ గౌరీదేవి

'చూడండీ! ఇంకో రెండుకాపీలు టైపు చేసి తీసుకురండి'

చేతికిదొరికిన మేటర్ని ఇచ్చి పంపే శాడు.

ఆమెను పంపెయ్యగానే ప్యూన్ రంగయ్య రెండుకవర్లు తెచ్చి ఇచ్చాడు.

తండ్రిరాసిన ఉత్తరంలో ఏముంటుందో చదవకుండానే తెలుసు. అతనికి అలవాటు ఉత్తరాన్ని చదివించింది.

చినబాబూ,

ఎందుకు మమ్మల్నిలా దూరంగా ఉంచి బాధ పెడతావ్? ఈ ఇంటికీ మాకళ్ళకీ దీపం నువ్వొకడివే! ఇటీవల ఒక సంబంధం వొచ్చింది. నిగురించిరాసి, ఫోటో పంపేసు. అమ్మాయి నిన్ను చూసి మురిసిపోతోందట. వెంటనే రా!

ఉత్తరం చదివిన సూర్నారాయణ మొహంలో ఒక్కక్షణం నవ్వు వెలిగింది.

రెండో వుత్తరంతో వసుంధర రెండే ముక్కలు రాసింది.

బావా,

నా పెళ్ళయ్యాక, వసుంధర బతికుందో లేదోకూడా నీకు గుర్తులేదు. శనివారం మెయిల్లో ఆయనతో బొంబాయి వెళ్తున్నాను. స్టేషన్లో నిన్ను రెండుక్షణాలు చూసినా చూసినట్టుంటుందని నా ఆశ—

నా పిచ్చిగాని నువ్వెందుకు వొస్తావు?

ఆత్మీయత పెనుగులాట్లం మూలాన ఈ ఉత్తరం —

ఉంటాను.

వసూ.

ఉత్తరం చదివేక సూర్నారాయణ కళ్ళల్లో వసుంధర కదలాడింది. కాస్త వొళ్ళుచేసివుంటుందేమో అనుకున్నాడు.

గులాబీలాంటి సౌందర్యం వసుంధరది. ఎర్రని ఛాయతో కలువరేకుల్లాంటి కళ్ళతో కట్టిపడేసే అందం ఆమెది.

వెతికి వెతికి మొగలి పువ్వు లాంటి మొగుణ్ణి తీసుకొచ్చేడు.

'అతడు ఎంత జోరుగా బంతి విసర గలడో, అంత జోరుగా పరిగెత్తగలడు. ఇంటర్ యూనివర్సిటీ మాచ్లో స్కిప్పర్గా రిప్రెజెంట్ చేశాడు...'

తను గాలించి తెచ్చిన క్వాలిఫికేషన్ని ఏ కరువుపెడుతోంటే వసుంధర ఒక్క మాట మాట్లాడలేదు

సూర్నారాయణ ఆమె మొహంకేసి చూశాడు

ఆమె కళ్లల్లో కన్నీళ్లు తిరుగుతున్నాయ్

'నీకు తెలీదు వసూ! నీకు క్రికెట్ మాచెస్ అంటే ఇష్టం అందుకని ....' సూర్నారాయణ గొంతుకలోంచి మాట పెగల్లేదు

సూర్నారాయణ కళ్ళల్లోకి చూసి అతని చేతుల్లో మొహం దాచుకొని వసుంధర గట్టిగా ఏడ్చేసింది

పెళ్లి తంతు అంతా తనే దగ్గరుండి జరిపించాడు సూర్నారాయణ

ఎర్రగులాబీలు రెండు బుట్టలనిండా తెప్పించాడు ఎలక్ట్రిక్ దీపాల్తో అలంకరించిన పల్లకీలాంటి రథంలో 'గులాబీ రాకుమారి' ఊరేగినప్పుడు 'సంపంగి మొగుడు' చిరనవ్వు నవ్వినప్పుడు పక్కగా నడుస్తున్న సూర్యనారాయణ చాటులో కనిపించనంతగా కుంచించుకుపోయాడు

ప్రపంచమంతా కళ్ళు చేసుకుని తననే చూస్తున్నట్టుగా అనిపించి అసలు నడవలేకపోయాడు.

ఆ సంరంభంలో తను వెనగ్గా అడుగు లేసి నడుస్తున్నప్పుడు గుండెల్లో దేవినట్టనిపించింది' అవమానంతో తలకొట్టేసినట్టయి రాత్రికిరాత్రే బయల్దేరి వచ్చేసి లీవ్ కాన్సిల్ చేసుకున్నాడు

గతమంతా కళ్ళకి కట్టినట్లుంది సూర్యనారాయణకి భవిష్యత్ అంతా అంధకారంగా కనుపిస్తోంది

ఫైళ్ళు వొస్తున్నాయ్ ఎలా డిస్పోజ్ ఆఫ్ చేస్తున్నాడో అతనికే తెలీదు జూనియర్స్ ఏవో అడుగుతున్నారు మెకానికల్‌గా జవాబుచెప్పి పంపించేస్తున్నాడు

డైరీ తెరిచాడు ఆవేళ తేదీలో ఏ వారమో చూశాడు రోజుకి రోజుకి తేడా తెలియకుండా చాలా రోజులయింది యంత్రం! . మరమనిషి! ...

సూర్యనారాయణ కళ్ళు చిత్రంగా వెలిగాయ్

ఆవేళ శనివారం — వసుంధర అదే రోజు వస్తుంది రాత్రి మెయిలు తొమ్మిదిన్నరకి

బొంబాయిలో ఏదో మేచ్ ఉండి ఉంటుంది అతనికి వసుంధర మేచ్ చూడటానికి అతడితో వెళుతోంది.

సూర్యనారాయణ ఫైళ్ళన్నీ మూసేసి ఫ్యూన్‌ని పిలవటానికి తలఎత్తాడు నాగరత్నం అతనికేసే చూస్తోంది ఆ రోజంతా నాలుగైదుసార్లు ఏదో పని వున్నట్టుగా తన వేపే చూడటం సూర్యనారాయణ గమనించాడు. రాత్రి కలలోని నాగరత్నంలా చిందరవందరగా జుత్తు నుదుటిమీద పడుతోంది.

ఎందుకలా చూస్తోంది?

మనసులో ఏం దాచుకుంది?

ఏడవలే! కలలోకివొచ్చిన ఊర్వసి కన్నేస్తోందిలా వుంది

ఆమె చూస్తోంటే తేళ్ళూ జెర్రులూ పాకుతోంది సూర్యనారాయణకి ఇతని చిరాకును గమనించినట్టుగా ఆమె మొహం తిప్పేసుకుంది

'అయ్యగారు పిలుస్తున్నారు'

ఫ్యూన్ రంగయ్య కబురు.

ఆఫీసర్‌గారి హుకూం!

'చూడండీ! మీరు ఎక్సెస్‌పేమెంట్ టూధవజండ్ చేసేశారు హెడ్‌ఆఫీసుకి వెళ్ళిఉంటే వార్నింగ్ వొచ్చేది.'

ఆఫీసర్ ఎంతో ఆప్యాయంగా తప్పును విప్పి చెబుతున్నాడు ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వమని ఎందుకడగడూ?

సూర్యనారాయణ మొహం ఎర్రనైంది పిడికిలి బిగుసుకుంది

'మీకు ఒంట్లో బాగులేదులా వుంది పర్మిషన్ తీసుకోలేక పోయారా?'

ఇంక అక్కడ నిలబడకుండా, మాట్లాడకుండా అతని చేతిలోని కాయితాన్ని తీసుకొచ్చి సీట్లోకివొచ్చి కూచున్నాడు సూర్నారాయణ.

నాగరత్నం నిలబడివుంది.

'ఏంకావాలి?' చాలా విసురుగా అడిగేడు.

'ఇవాళ నా బర్త్‌డే అండీ! అదీకాకుండా ఇంకో అకేషన్ కలిసింది. మీరు తప్పకుండా 'టీ'కి మా ఇంటికి రావాలి.'

నాగమదేవికి జోడీ ఎవరూ దొరకలేదులా వుంది సూర్నారాయణ జవాబు చెప్పేలోగానే గ్రహించినట్టుగా అంది

'ఎంతోసేపు ఉండనక్కరలేదు మీ కిష్టం లేకపోతే వొచ్చిన వెంటనే వెళ్ళిపోవచ్చు మెయిన్‌రోడ్ 'జంక్షన్' దాటి రెండో టర్నింగ్‌లో మొదటి ఇల్లే మాది.

సరసమైన ధరకి వస్త్రాలు?

ట్విన్ టస్కర్

డ్రిల్‌లు పాప్లిన్‌లు·గాబర్డీన్‌లు టస్సూర్‌లు మొదలైనవి

మధుర మిల్స్

మధురై, దక్షిణ ఇండియా

Bensons 1841 A TEL

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్త ప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోధ కాళ్లు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులకు పోస్టు ద్వారా కూడా వైద్యము చేయబడును

శ్రీ బాలాజీ వైద్యశాల డా॥ పి. కుమారస్వామి దేవర, టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 551

బ్రాంచి : 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

వాయిదాలలో ట్రాన్సిస్టర 3 BAND

వాయిదాలలో ట్రాన్సిస్టర్ 3 బాండ్లు ఆల్‌వర్ల్డ్ వాల్వ్‌లెస్ ట్రాన్సిస్టర్ ధర రూ॥ నెలసరి రు 5/- చొప్పున వాయిదాలలో అన్ని ప్రాంతములకు పంపగలము

SOUND SALES
ROOP NAGAR
(31) DELHI-7

అరుణ్నరకి తెచ్చుకరండా వొస్తారు.'

పోర్షన్ అప్పచెప్పినట్టుగా గబగబా చెప్పేసి వెళ్ళిపోయింది.

సూర్నారాయణ వాచీ చూశాడు. అయిదున్నర అయింది. అందరూ అప్పుడే వెళ్ళిపోయారు. అవును మరి, వాళ్ళు తనలా వొంటరి వాళ్ళుకాదు.

ఇంటికి వెళ్ళగానే అందంగా అలంకరించుకున్న భార్యలు చిరునవ్వులు చిందిస్తూ కాఫీని అందిస్తారు.

సాయంత్రం ఏ బీచ్‌కో, సినిమాకో పోయి, ఊసులాడుకుంటూ, ఒకళ్ళ నొకళ్ళు రాసుకుంటూ, కళ్ళల్లోకి చూసుకుంటూ, ఆనందంగా గడిపేస్తారు.

వాళ్ళ జీవితంలో అపశ్రుతులు లేవు. ఏ నెలాఖరునో ప్రియురాలు ప్రణయకోపం చూపిస్తుంది.

తనని జీవితం అడుగడుక్కీ పరిహసిస్తుంది. ఒంటరితనం అణువణువునూ కాల్చేస్తోంది.

ఎంతకాలం ఈ వేదన?

ఎవరికోసం ఈ నిరీక్షణ?

నాగరత్నం తనకోసం వేచివుంది.

...రిక్షాని పిల్చాడు. హోటల్‌లో దిగి కాఫీ తాగాడు. సిగరెట్ వెలిగించుకున్నాడు.

'పాపం నాగరత్నం పూర్‌గర్ల్. ఆమెకి మాత్రం కోరికలుండవూ? ఎంత అన్‌సివిలైజ్డ్‌గా బిహేవ్ చేస్తున్నాడు ఆమె పట్ల?—తన ప్రవర్తన ఆమెలో ఎంతటి కలవరం కలిగించిందో? హృదయంలో ఎన్ని ఆశల్ని, ఆవేదనని నింపుకుందో?'

జాలితో సూర్నారాయణ మనస్సు ద్రవించుకు పోయింది పార్టీకి వెళ్ళటానికి నిర్ణయించుకున్నాడు. ప్రెజెంటేషన్‌కి ఖరీదయిన పెన్నొకటి కొన్నాడు

రిక్షా దిగిన సూర్నారాయణకి ఎదురెళ్ళి ఆహ్వానించింది నాగరత్నం.

లోపలికి అడుగెడుతోంటే 'ఓకో ప్లెజెంట్ సర్‌ప్రయిజు' అంది.

లోపల రామ్మూర్తి కూర్చున్నాడు. పంజాబీ లాల్చీ, షరాయి వేసుకుని జంబుకానామీద కూచుని, హార్మోని శృతి చూస్తున్నాడు.

కాలేజీ రోజుల్లో అమ్మాయిల కళ్ళన్నీ రామ్మూర్తిమీదే ఉండేవి. రామ్మూర్తి కళ్ళల్లో వడ్ల జడ్జీగారి అమ్మాయికి

ఎర్రగులాబి

న్నాళ్ళోజులకొకసారి హిష్టీరియా వొచ్చేది. హీరో వేషానికి కాల్సొచ్చిన రామ్మూర్తి ఐదు సంవత్సరాల తర్వాత అదే కనుపించటం.

'సూరీ! మూడుపదులు నిండకుండానే అన్ని అనుభవాలూ అయిపోయినయ్‌రా' అన్నాడు.

సూర్నారాయణ మాట్లాడకుండా రామ్మూర్తికీ నాగరత్నానికీ ఉన్న సంబంధం ఆలోచిస్తున్నాడు

'సినిమాకిపోయి, డ్రామా కంపెనీలో చేరేను. కార్లలో తిరిగాను. క్లబ్బులో దూరేను. ఆగ్రా, ఎల్లోరా, కోణార్క చూశాను...'

రామ్మూర్తి చెబుతున్న సంగతులేవీ చెవికెక్కటం లేదు సూర్నారాయణకి.

జీవితాన్ని కాచి వడబోసి తెలుసుకున్న అనుభవం మాత్రం విశాలమైన నుదురుపైన ప్రతిఫలించి రామ్మూర్తి ఒక కొత్త మనిషిగా కనిపిస్తున్నాడు.

నాగరత్నం వలువుకి మాచ్ అయ్యేలా తెల్లటి చీరను తెల్లటి రవికనూ కట్టుకుంది. జడలో గులాబీ లేదు. మల్లెలమాల వేలాడుతోంది.

'ఇంత పొగరుగా, నిరసనగా నాగరత్నాన్ని వొదిలేసి వెళ్ళిపోయినా ఆశతో నాకోసం ఎదురుచూస్తూ నేవుంది. నాగరత్నం ఎవరో అనుకోగలవ్. స్వయానా మేనత్తకూతురు ... నాగరత్నం అందరికీ అందంగా కనిపించకపోవచ్చు... ఈ కోకిలకి లతలా పాడటం వొచ్చు తెలుసా?...నాగరత్నంది నీమల్లే మల్లె పూవులాంటి హృదయం... బంగారు కొండని వొదిలేసి ఇన్నాళ్ళూ రాళ్ళనీ రప్పల్నీ ఏరుకుంటూ కూచున్నాను. డబ్బుతో, అందంతో కొనుక్కునే వస్తువులు వేరు హృదయంలో కొనగలిగిన వస్తువులు జీవితంలో వేరు. నాగురించి నిజంగా బాధపడగలిగే మనస్సు కావాలి నా సుఖసంతోషాలకోసం అనునిత్యం తపించే సహభాగిని కంటే అందమైన వస్తువు ఈ ప్రపంచంలో ఎక్కడుంది చూపించు?...' రామ్మూర్తి ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు.

'నాగరత్నంకి భగవంతుడు అందం ఇవ్వకపోవొచ్చు: కోకిలలాంటి కంఠస్వరం ఇచ్చాడు...ఆమె అనాకారితనం గుర్తుకు తెచ్చుకుని బాధపడుతూ పాడటం కూడా మానేసింది. భగవంతుడు మనిషికి అన్ని వరాలూ ప్రసాదించి వొదిలిపెడితే మానవుడు పరిపూర్ణుడు కాలేడు. లేనిదానికోసం విచారిస్తూ కూచుంటే చాలా విలువైన జీవితం మోడువారిపోతుంది. ఈ ప్రపంచం మనకోసం ఆగదు ప్రకృతి సృష్టిలో గులాబీతోపాటు గడ్డి పువ్వులు కూడా ఉన్నాయి. దేని అందం దానికుంది. దేని ప్రత్యేకత దానికుంది. ముళ్ళపొదల్నీ, లతానికుంజాల్నీ ఒరుసుకు ప్రవహించే నదీజలంలా జీవితం ఉరకలు వేసుకుంటూ పోయి చైతన్య సాగరంలో అంతమవ్వాలి...'

రామ్మూర్తి వాక్ప్రవాహం అంతం లేకుండా పోతోంది.

సూర్నారాయణకి అంతరాంతరాల్లోంచి పశ్చాత్తాపం లాంటిది కెరటంలా లేచింది.

పెళ్ళికి ముందురోజు వసుంధర మాటలు అతనికి గుర్తుకొస్తున్నాయ్.

'నీకింతటి భావుకత్వం తగదు బావా! నేను సుఖపడతానని అపోహపడి గుండెల్లో కార్చిచ్చును రగుల్చుకుంటున్నావ్. నువ్వు.. నువ్వు ఎంత మంచివాడివో అంత కసాయివాడివి...'

'గులాబీ, నీకు తెలీదు...నేను దుర్బలహృదయుణ్ణి... శాపగ్రస్తుణ్ణి... దేవతలు, నాలాంటి మామూలు మనుష్యులతోపాటు ఏడవకూడదు. తప్పు...'

వసుంధర సూర్నారాయణ మనస్సులోని మాటలు చదవలేదు. తునాతునకలయిపోయిన హృదయాన్ని తిరిగి అతికించలేదు.

రామ్మూర్తి ప్రోత్సాహంతో నాగరత్నం తియ్యని పాటను పాడింది. నాగరత్నం కంఠంలో దాగిన మూగబాధ తేనెవాకగా మారి మృదుమధురంగా వినిపించింది.

సూర్నారాయణ ఇక వెళ్ళటానికన్నట్టుగా లేచాడు.

'నువ్వే మా పెళ్ళిపెద్దవి. వొచ్చే శుక్రవారంనాడే పెళ్ళి...' హెచ్చరిస్తూ, రామ్మూర్తి సాగనంపాడు.

నాగరత్నంకేసి క్షమించమని వేడుకుంటున్నట్టుగా తీసుకొచ్చిన పెన్ ప్రెజెంట్ చేశాడు సూర్నారాయణ.

వెనక్కి తిరగబోతూన్న సూర్నారాయణకి

కృతజ్ఞతతో చూస్తూ వేలబడిపోయిన నాగరత్నం మొహం అందంగా కనిపించింది.

తను అసహ్యంగా అల్లుకున్న కలలు, ఆలోచనలు ఈ టెల్లా పొడిచాయ్. నాగరత్నంకి ఏం తక్కువని? రామ్మూర్తి కంటే తను ఎందులో గొప్ప?

సూర్నారాయణ టైమ్ చూశాడు.

మెయిల్ రావటానికి యింకా అరగంట టైముంది.

ఈలోగా మార్కెట్టుకెళ్ళి పువ్వులు కొనుక్కుని వెళ్ళొచ్చు...రకరకాల పువ్వులు గులాబీలు, సంపెంగలూ, మల్లెలు, విరజాజులూ—

వాడిపోయిన దవనంకూడా పూలమాలలో చోటు చేసుకుంది.

ఎంచి, ఎర్రని పెద్ద గులాబీని కొన్నాడు. రిక్షానిపిల్చి స్టేషన్‌కి పోనిమన్నాడు...

మెయిల్ రాక్షసిలా నిప్పును చిమ్ముతూ ప్లాట్‌ఫారం కేసి ఆగింది.

సెకండ్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ లోంచి వసుంధర ఆత్రుతగా గేటుదగ్గర నిలబడి సూర్నారాయణని గాలిస్తోంది.

వసుంధర మొగుడు గబగబా సూట్‌కేస్ తెరిచి రెండు పెగ్గులు రమ్‌బాటిల్ లోంచి గొంతులో వేసుకున్నాడు.

వసుంధర కనుమరుగు ఐనప్పుడల్లా రెండు చుక్కలు వేసుకుంటూనే ఉన్నాడు. వొద్దని వారించినప్పుడల్లా బుగ్గలు కందేలా రెండు దెబ్బలు వేస్తూనే వున్నాడు.

వసుంధర తనతో వొస్తానని పీడించకపోతే స్నేహితులతో టాక్సీలోపోయి, అడ్డూ అదుపూ లేకుండా 'తాజ' లో ఏ సొగసుకత్తె ప్రక్కనో కూచుని 'స్కాచ్'ని సేవించేవాడు.

అనవసరంగా ఈ పెళ్ళాం లంపటం తగిలించుకుని తన సుఖాల్ని, సరదాల్ని చంపుకున్నాడు.

తొమ్మిది అవున్సులకి పైగా వేసుకున్న మందు గట్టి కిక్ ఇచ్చింది. కణతలు బద్దలయి, కడుపులో తిప్పేసింది.

భళ్ళున వాంతి చేసుకుని కుప్పలా పడిపోయాడు. సీసా విరిగి పెద్ద చప్పుడు చేసింది.

భర్త పడిపోవటం చూసిన వసుంధర కంపార్ట్‌మెంట్ ద్వారం దగ్గర్నించి వెనక్కి వొచ్చేసింది...

గబగబా పరుగెడుతుంటూ, పరుగెత్తూ [illegible] సూర్నారాయణ [illegible] కంపార్ట్‌మెంటులూ వెతికేస్తున్నాడు.

చూపరులకి ఆ పడక వినోదంగా ఉంది... సూర్నారాయణ ఎవర్నీ లక్ష్యపెట్టటంలేదు.

ఎదురొచ్చేవాళ్ళని పక్కకి తోసేసి దారి చేసుకుంటూ వెడుతున్నాడు.

చెమటతో వొళ్ళంతా తడిసిపోతోంది. అయినా చేతిలోని పువ్వును నలగనివ్వలేదు.

పెట్టెలు, బుట్టలు తగిలి కండ పూడొచ్చేట్టు గీసుకుపోయినా నొప్పి తెలీటంలేదు.

ఒకటే లక్ష్యం...ఒకటే ఏకాగ్రత.

అంతవరకూ నొక్కి పెట్టి వుంచిన మమకారం తుఫానులా విజృంభిస్తోంది.

ఆపేక్ష గుండెలను పెళ్లగించివేస్తోంది. వసుంధరని ఒక్కసారి చూస్తే చాలు.

మూడు లోకాలు ఒంటికాలిమీద ప్రదక్షిణం చేసెయ్యగలడు.

జీవితంతో రాజీపడ్డాను వసుంధరా అని చెప్పాలి. రామ్మూర్తి తన కళ్ళను తెరిపించిన వృత్తాంతం ఆమెకి వినిపించాలి.

పిచ్చిపిల్ల పాపం! ఎంత బాధపడుతూ వుత్తరం రాసిందని!

కాని కాని వసుంధర ఎక్కడా కనిపించదే? కంపార్ట్‌మెంట్ అంతకంతకూ పొడుగైపోతోంది.

గార్డు విజిల్ వేశాడు. జెండా ఊగింది. సూర్నారాయణకి గుండెల్లో నీరసం చోటు చేసుకుంది. ట్రెయిన్ కదిలింది.

సూర్నారాయణ 'వసుంధరా' అని కేకేశాడు. ట్రెయిన్‌కూత ఆ పిలుపుని మింగేసింది.

సూర్నారాయణ జీవితంలో మొదటిసారిగా పరిగెత్తేడు.

ట్రెయిన్ వేగాన్ని పుంజుకుంది.

వొంకరకాలు సూర్నారాయణను ట్రైలుతో పరిగెత్తించ లేదు.

చేతిలోని పువ్వుని బలంగా ట్రైల్లోకి విసిరాడు. కిటికీలోంచి దూసుకుపోయిన పువ్వు కంపార్ట్‌మెంట్‌లో పడింది.

ట్రైలు వొయ్యారాలు పోయి వొంపు తిరిగేదాకా సూర్నారాయణ చూస్తూనే ఉన్నాడు.

వసుంధరతోపాటు పువ్వుకూడా వెంట వెడుతోంది.

కనీసం ఆమెని చూడలేకపోయినా తన మమకారం పువ్వుగా ఆమె వెంటనంటే ఉంది.

తన వొంకర కాలుకేసి చూశాడు సూర్నారాయణ. అది ఇక వికారంగా కనిపించటం మానేసింది.

రాజీ!

జీవితం రాజీ పడటంలోనే ఉంది.

వసుంధరను తను మళ్ళీ చూస్తాడు.

జంటగా వెళ్లి ఆమెకు గులాబీమాలను బహూకరిస్తాడు. నిరంతర జీవనవాహిని మలుపులు తిరుగుతూ వెళుతోంది. అనుభవాలను జీర్ణించుకుని సాగనులు దిద్దుకుంటోంది.

ట్రెయిన్‌లో వసుంధర సూర్నారాయణని గురించే ఆలోచిస్తోంది.

'వసుంధరాజీ!' అంటున్న మొగుడు తాగనని ప్రమాణం చేస్తున్నాడు మత్తులో.

వసుంధర కన్నీళ్లు ఒత్తుకుంది. ●